# ముసలి కన్నీళ్ళు

పోలాప్రగడ రాజ్యలక్ష్మి



ప్రకృతి మాత ఒడిలో హాయిగా ఉయ్యాల లూగుతున్నట్లు చిరుగాలికి మెల్లగా తలలూపుతున్న చెట్లకి ఏం వచ్చిందో ఉన్నట్టుండి వీరాంగం మొదలు పెట్టాయి. పిల్లలకోసం తల్లి రాల్చే కన్నీటి బొట్లులాగ ఆకాశం పొద్దుటి నుంచీ ఏడుస్తూనే ఉంది అమ్మ మాటని చెవిని బెట్టని అల్లరి పిల్లల్లాగ "ఆ! ఈ గాలీ వానా ఎప్పుడూ ఉండేదేలే!" అని నిర్లక్ష్యంగా చప్పరించి పని పాటలకి పోయేవాళ్ళందరూ, ఎవరి ఇళ్ళూ ఎవరి గుడిసెలూ వాళ్ళు వదిలి, పనుల్లోకి పోయారు.

సరమ్మ సంతానం కూడా కొరిక్కూ అదే పని చేసింది. అయితే వెళ్ళేటప్పుడు మాత్రం ఇద్దరు కొడుకులూ, కోడళ్ళూ కూతురూ అల్లుడూ ఆరుగురూ ఓ అరుపు అరిచారు "ఇదిగో— ఓ ముసలమ్మోయ్- ఇయ్యాల సంతకి ఎల్లామాక. ఈ గాలివానకి ఎక్కడేనా పడి సత్తావు ఈ పూటకి గంజి మేం ఎవరేనా పోస్తాంకాని కాస్త పిల్లలని సూసుకుంటూ పాకలకాడేఉండు" అంటూ. సరమ్మ సణుక్కుంది "గాలివానట గాలివాన. ఆల్లంతా ఎల్లొచ్చుగాని ఈ ముసిలి దాని పేణానికే బయం కాబోలు. నాకు పోసే గుక్కెడు గంజి కోసమే తన్నుకుని, సివరికి కరివేపాకూ కొత్తిమిరీ అమ్ముకుని నీ బతుకు నువ్వు బతుకు అని వొగ్గేసిన ఈ బిడ్డలు, ఇయ్యాల నాకు గంజి పోస్తారట. గంజి" విరక్తిగా నవ్వుకుని బోసి నోటినే ఓ మారు చప్పరించుకొంది.

సరమ్మ నవ్వినంతసేపు పట్టలేదు 'ఓలమ్మో ఈ గాలేంటి, ఈ వానేంటి? నా బిడ్డలందరూ గూటికి జేరేనా? ఆళ్ళొచ్చేదాకా ఈ పసికూనల్ని సూడగలనా!' అంటూ తనని కరుచుకొని బిక్కమొహాలతో ఏడుస్తూన్న మనుమల చుట్టూ చేతులేసి, భయంతో వణుకుతూ దిగాలుపడి కుంది పోడానికి.

గాలి కెగిరిపోతూన్న జుట్టునీ చీరనీ, గుప్పిళ్ళలో అదిమి పట్టుకుని, పడుతూ లేస్తూ వచ్చిన రెండో కోడలు ముత్యాలిని చూసేసరికి ముసిలిదాని ప్రాణం కొంచెం కుదుటబడింది "ఏవే పని వొగ్గేసి వచ్చేశావా? మంచిపని చేశావు. ఆళ్ళు కూడా వొచ్చేస్తే బావుణ్ను. అదిగో నీ సంటాడు ఉయ్యాల్లో గుక్కెట్టి ఏడిసేస్తున్నాడు. అడ్డాల్లో కూసోపెట్టుకుని కాసిని పాలియ్యి" అంది. పాకలో తాటి దూలానికి నేలాడేసిన గుడ్డ ఉయ్యాల్లో గుక్కపట్టి ఏడుస్తూన్న పసివాణ్ణి ఎత్తి గుండెలకి అదుముకుంది ముత్యాలు. పాలు తాగి వాడు నిద్రపోయాక మళ్ళీ ఉయ్యాల్లో పడుకోబెట్టింది.

ఇంతలో సరమ్మ పెద్దకొడుకు కోటయ్య రెండోవాడు సత్తెయ్య, అల్లుడు సింహాద్రి, పిచ్చి తెగింపుతో తలలు వంచి ఎదురుగాలిలో బలంగా పెడల్స్ని అదిమి తొక్కుతూ రిక్షాబళ్ళని అతి బలవంతం మీద తోసుకుని

పాకలు చేరుకున్నారు. "ఓరి నాయనో ... ఓరి నాబో" అనుకుంటూ సిట్టెమ్మ, మాలచ్మి, వచ్చి తమ తమ పిల్లల్ని సరమ్మ దగ్గర్నుంచి తీసుకుని దగ్గరగా హత్తుకున్నారు.

"ఎవరి గుడిశల్లోకి వాళ్లు పొండి — తడిసిపోతున్నా"

"వొద్దు— ఈ గాలికి గుడిశలు ఆగేలాగ లేవు"

ఇజ్... జ్... ఓ.. ఓ ..ఫెళ . ఫెళా... ధన్...

"అమ్మో... ఓరినాయనో ... లచ్మి ... అన్నయ్యా...దేవుడో . ఇటు రాకండి ... కొమ్మ ఇరిగి పడిపోతోంది..."

ఇలా కేకలతో అరుపులతో చప్పుళ్లతో ఒక్కమారు వాతావరణం అంతా ప్రళయ భయంకరంగా మారిపోయింది.

కుండపోతగా వాన కురుస్తూనే ఉంది. మధ్య మధ్య నల్లని ఆకాశాన్ని చీల్చుకుని మిరుమిట్లు గొలిపే తెల్లని త్రాచులా మెరుపు ఒకటి మెరిసి మాయం అవుతోంది. వెంటనే గుండె లవిసేలా భయంకరమైన ఉరుము! అన్ని వేపుల నుంచీ వేళతో సహా కూలి పోతూన్న చెట్ల చప్పుళ్ళు. పాకలమీద ఆకు లెగిరిపోతున్నాయి. గాలివేగం నిముష నిముషానికీ హెచ్చిపోతోంది. సిమెంటు రేకులూ, ఇనుప రేకులూ ఎక్కడ నుంచో వచ్చి పాకల దగ్గర పడుతున్నాయి. పాకల దగ్గరున్న వేప చెట్టుతో సహా అన్ని చెట్లూ తలలు విరబోసుకుని ఊగిపోతూ ఏ క్షణాన్నైనా కూలిపోతాయి అన్నట్టున్నాయి.

రకరకాలైన ఆ ధ్వనులకి హడలిపోయి, మీద ధారగా కురుస్తూన్న వాన నీళ్లకి వణికిపోయి, ఉయ్యాలలో ఉన్న బిడ్డ కెవ్వున అరిచాడు. తడి బట్టలతో గడగడ లాడుతూ ఓ మూల ఒదిగి నుంచున్న ముత్యాలు, ఒక్క ఉదుటున వెళ్ళి ఉయ్యాలలో బాటుగా బిడ్డని గుండెలకి అదుముకుంది.

"ఆకులన్నీ ఎగిరిపోయి, పాక నిలువ నీడ లేకుండా అయిపోయింది. వేప చెట్టు కూడా ఊగిపోతోంది. ఏ క్షణాన్నైనా కూలి పోవచ్చు. ఇక్కడ ఉంటే ప్రమాదం. ఎక్కడికేనా వెళ్లి తలదాచుకోడం మంచిది." ఇలా అనుకుని సత్తెయ్య, వంగిపోయిన పాక నిట్రాడుని తప్పించుకుని పాక యివతలికి వచ్చాడు. చుట్టూ దట్టంగా వర్షపుధారలు! నీటి తెర! అడుగు అవతల ఏం ఉందో కన్పించడం లేదు. మొహం మీద నుంచి జారుతూన్న నీటిని తుడుచుకుని అటూ ఇటూ చూశాడు పక్క పాకల్లోంచి ఏవో నీడలు కదులుతున్నట్లు కనిపించింది. అన్నయ్యా — బావయ్యా కాబోలు! ఆడోళ్ళనీ పిల్లల్నీ తీసుకుని పాక వొదిలి పడుతూ లేస్తూ ఎక్కడికో బయలుదేరారు. "వొరేయ్! నేనూ వొస్తున్నా" అని సత్తెయ్య అరిచిన అరుపు, ఫెళ ఫెళా విరిగి పోతూన్న వేపచెట్టు కొమ్మ చప్పుడులో అతని చెవులకి అతనికే విని పించలేదు


"హమ్మో...అమ్మపాకమీద కొమ్మ విరిగి పడిపోయింది," అంటూ అటుకేసి ఒక్క ఉరుకు ఉరికాడు సత్తెయ్య. పడిపోయిన కొమ్మతాలూకు రెమ్మలూ ఆకులూ, కూలి పోయిన పాక వాసగెడలూ ఆకులూ, ఒక్కొక్కటే తప్పించుకుంటూ దారి చేసు కుంటూ సరమ్మకోసం వెతకసాగాడు. కాళ్ళూ చేతులూ నీరసంతో పీకేస్తున్నాయి. కొమ్మలూ గెడలూ గీసుకుపోతున్నాయి. ఒక్కొక్క గాలి విసురుకి వచ్చిన వానధారలు ఛెళ్ళున చెంపలకి తగులుతూంటే, తూలి పక్కకి ఒరిగి పోతున్నాడు సత్తెయ్య. ఆయాసంతో నోరు ఎండిపోయి, నాలుక పిడచగట్టుకుపోతోంది. తల్లి ఏమైందా అనే ఆదుర్దా. గుండెల్లో కొండంతభయం.

ఆకాశంలో ఒక్క మెరుపు మెరిసింది. క్షణం సేపు అంతా వెలుగు పరుచుకున్నట్లయింది. ఆ వెలుగులో కూలిన తాటినిట్రాడు కింద, ముద్దగా ముడుచుకుపోయి చలనం లేకుండా పడిఉన్న సరమ్మ!

"అమ్మా" అని పిచ్చిగా అరిచి, వెర్రి ఆవేశంతో తాటినిట్రాడుని భుజం కాసి, లేపి, పక్కకి పడేశాడు. తల్లి ముక్కు దగ్గర వేళ్ళు పెట్టి చూశాడు. మెల్లగా శ్వాస తగిలింది. "హమ్మయ్య" రెండుచేతులతోటీ తల్లిని ఎత్తుకుని ఇవతలకి తీసుకువచ్చాడు. తన పాకదగ్గర నిలబడి ఆహోరుగాలిలోంచే "ముత్తెలూ—సంటాడిని తీసుకుని వచ్చెయ్యి. బడి అరుగు మీదకి పోదాం. ఈడే వుంటే ఈ రేత్రి అన్నేయంగా చచ్చి పోతాం" అని ఒక్క పొలికేక పెట్టాడు. అతను ఏం అంటున్నాడో ఆ హోరు గాలిలో అర్థం కాలేదుకాని, మొత్తం మీద మావ గొంతు మాత్రం వినిపించింది ముత్యాలుకి.

చంటాడిని గుండెలకి అదుముకుని పాక ఇవతలకి వచ్చిన ముత్యాలు, నీటితెర అవతల నుంచి నీడలా కనిపించింది సత్తెయ్యకి. "సీకట్లో జాగర్త. కాళ్లకి ఆకులూ కొమ్మలూ రేకులూ తగుల్తాయి. గాలి ఇసిరేస్తోంది. నెమ్మదిగా, నా ఎనకాలే రా" అంటూ సత్తెయ్య అడుగు కదిపాడు.

కన్ను పొడుచుకున్నా కనిపించని చీకటి. మనిషిని అమాంతం ఎత్తి ఆమడ దూరం విసిరేస్తున్నగాలి. ముందు నడుస్తూన్న సత్తెయ్య ఎటు వెళుతున్నాడో ముత్యాలకి కనిపించడం లేదు. వెనకాల ముత్యాలు



# 84 టన్నుల బరువున్న "స్కైలాబ్" పడిపోతున్నదా?

అమెరికా ప్రయోగించిన అంతరిక్ష పరిశోధనాగారం యీ మధ్య భూమ్మీదకి పడిపోయే ప్రమాదం వచ్చింది. 240 మైళ్ళ ఎత్తున భూమిచుట్టూ తిరుగుతున్న 84 టన్నుల బరువుగల యీ 'స్కైలాబ్'ను అమెరికా టెక్సాస్ రాష్ట్రంలో హ్యూస్టన్‌లో వున్న జాన్సన్ రోదసీ కేంద్రంలో వున్న నిపుణులు జూలై 19 నుంచి జూలై 25 దాకా రేయింబవళ్ళు తంటాలుపడి — పడిపోకుండా తిరిగి దాని కక్ష్యలో ప్రవేశపెట్టగలిగారు. ఇప్పుడిది మరో ఏడాది కాలంపాటు భూభ్రమణాలు కొనసాగిస్తుందని ఆశపడుతున్నారు. 1978 ఏప్రిల్ నెలలో యిది భూమ్మీద ఒక "ఉల్క" మాదిరిగా మండుతూ రాలిపోతుందేమోనన్న భయం యిప్పుడు పోయింది! — ఆ తరువాత పడిపోకుండా మరో వెయ్యి సంవత్సరాలు భూమిని చుట్టే మాదిరిగా దీన్ని అంతరిక్ష కక్ష్యలో నెట్టేయడానికి 1979 అక్టోబరులో అమెరికా ఆకాశంలోకి పంపించనున్న "స్పేస్ షటిల్" రోదసీ శకటం ఉపయోగపడుతుంది. ఆ "స్పేస్ షటిల్" శకటం మీద యీ "స్కైలాబ్"ని మరింత స్థిరంగా వుండే "భూ కక్ష్య" లోకి త్రోసేయడానికి చాలినంత బలం గల రాకెట్‌ను పంపిస్తారు ... దాంతో "స్కైలాబ్"కు భూపతన ప్రమాదం తొలగిపోతుంది. ప్రస్తుతం యిది ఒక మూల క్రిందకి యీడ్చినట్టు వూగుతూ అది వున్న ఎత్తు నుంచి సుమారు 30 మైళ్ళు దిగజారిపోడానికి కారణం సూర్యగోళం మీద వున్న నల్లని మచ్చలే నట! ఈ నల్లని మచ్చలు భూమికి చుట్టూ వున్న అంతరిక్ష వాతావరణాన్ని బాగా వేడి నెక్కించేస్తాయి. దాంతో అది వ్యాకోచం చెంది— యిట్లా ఆకాశంలో తిరుగుతున్న రోదసీ శకటాలను కిందికి గుంజుతాయి!

మొత్తంమీద 25 రకాల తంటాలు పడి— స్కైలాబ్‌ను — సుమారు 2340 కిలోగ్రాముల "యింధన శక్తి"తో పైకి నెట్టగలిగారు.

స్కైలాబ్ పడిపోతే నేరుగా వాతావరణంలో దొరబడి అది మండుతూ భూమిని తాకుతుంది—ఇది ఒక "ఉల్కాపతనం" లాంటిదే నన్నారు శాస్త్రవేత్తలు. దీనిమీద మానవ భద్రతకి ప్రమాదం వాటిల్లగలదన్న గోలకి సమాధానంగా గడచిన రెండు వందల సం.ల కాలంగా వున్న రికార్డులు చూడగా— ఉల్కాపతనం వల్ల ఒక్కరూ కూడా చావలేదు. 8 మందికి గాయాలైనాయట అంతే! [★★★]

వస్తోందా లేదా అని ఆగి చూసే అవకాశం సత్తెయ్యకి లేదు. రెండు చేతుల మీదా బరువుగా తల్లి శరీరం. తన వంట్లో క్షణ క్షణానికీ పెరిగి పోతూన్న నీరసం. కాళ్ళు తూలిపోతున్నాయి. గాలి తోసేస్తోంది. అడుగు పడటం లేదు. చిందరవందరగా పడిపోయిన ఆకులూ, కొమ్మలూ, రేకులూ, కాళ్ళని కోసేస్తున్నాయి. కాళ్ళు ఎలా లేస్తున్నాయో ఎక్కడ పడుతున్నాయో జుట్టూ, మొహం, బట్టలూ అన్నీ తడిసి ముద్దయిపోయాయి. కాళ్ళ గాయాల్లోంచి కారుతూన్న రక్తాన్ని వెంటాడించి కారుతూన్న నీళ్ళు కడిగేస్తున్నాయి. పడుతూ లేస్తూ వచ్చి పట్టుదలతో మొత్తంమీద బడి అరుగు చేరుకుని సరమ్మ శరీరాన్ని అక్కడ ఒక గోడకి చేరేస్తూ 'హా మల్లయ్య' అని గసి పెట్టుకున్నాడు సత్తెయ్య. అప్పటికి ఓ గంట క్రితమే భార్యా పిల్లలతో అక్కడికి వచ్చిపడి చేరుకున్న కోటయ్యా సింహాద్రి ఒంటి మీదున్న బట్టలు పిండుకుంటూ "వచ్చావా? ముసిలావిని మోసుకొచ్చావు బాగానే ఉంది. కాని ముత్తేలు ఏదిరా?" అన్నారు.

## కుక్క కన్నీళ్లు

సత్తెయ్య గుండె గుభిల్లుమంది. "అవును. ముత్తే లేది?" వెనక్కి తిరిగి చూశాడు. నల్లని కాటుక కొండలా భయంకరమైన చీకటి— ఆ చీకట్లోంచి రేకులు వచ్చి ఎగిరిపడుతూన్న చప్పుళ్ళూ, చెట్లు విరిగి పడిపోతూన్న శబ్దాలూ, తను లాగే పూరి పాకల్లోంచి పారిపోయి వస్తూన్న వందల వేల నిర్భాగ్యుల ఆక్రందనలూ అరుపులూను.

ఓ పక్క నుంచి ప్రకృతి ఘోష
మరోపక్క నుంచి మానవ ఘోష
సృష్టికి అవే అంతిమ ఘడియలు అనిపిస్తున్నాయి.

వెర్రిగా ఒక్క అరుపు అరిచి "నా ముత్తేలో— నా సంటాడో!" అంటూ తిరిగి ఆ గాలి వానలోపడి వెనక్కి వెళ్ళబోయాడు సత్తెయ్య.

"ఈ చీకట్లో ఎక్కడని వెతుకుతావు — అసలు దారి తెలిస్తే ఏమన్నా అనుకోవచ్చు అని— అయినా సువ్విగాలి హోరులోపోయి ఏ చెట్టో కూలి పోవడమే కాని, ముత్తేలూ సంటోడూ ఈ పాటికి ఏ డాబా యింట్లోకో చేరి, ప్రాణాలు దక్కించుకునే ఉంటారు. తెల్లారేక చూసుకుందాంలె కూసో" అంటూ కోటయ్యా సింహాద్రీ జబర్దస్తీగా పట్టుకుని సత్తెయ్యని ఆపుజేసేశారు.

చేసేదేంలేక గుడ్లనీరు కుక్కుకుంటూ వానలోకి శూన్యంగా చూస్తూ, భయంకరమైన శబ్దంతో వచ్చి తనముందే పడి ముక్కలు ముక్కలుగా విరిగిపోతూన్న సిమెంటు రేకుల చప్పుళ్ళు వింటూ, నిస్సహాయంగా కూర్చుని ఆ కాళరాత్రిని క్షణం ఒక యుగంగా గడిపాడు సత్తెయ్య.

గాలివేగం తగ్గింది. సన్నగా చినుకు మాత్రం పడుతోంది. తూరుపు దిక్కు కొద్దిగా తెల్లబడుతోంది. సత్తెయ్య లేస్తూ "అన్నయ్యా అమ్మని చూస్తూ ఉండు. నేనువెళ్ళి ముత్తేల్నీ సంటోడినీ వెతుక్కొస్తాను" అంటూ ముద్దగా పడిఉన్న సరమ్మ శరీరాన్ని కోటయ్యకి అప్పగించి, తాను తిరిగి తమ పాకల వైపు బయలుదేరాడు.

తెల్లవారుతూ ఉన్నా, పక్షుల కూతలేం వినిపించడంలేదు. చెట్లని ఆశ్రయించుకొన్న ప్రాణాలు ఆ చెట్లతో పోయి ఉంటాయి.

**WHEN NATURE FAILS**

New మరింతవిత్తు పొడుగు కాగలరు
H Super (2మంది 8అం. దరజు పూవి)
eight (For Super Heightness)
పెరిగిపొడుగు పెరగడలచుకుంటే ప్రపంచ ఖ్యాతి పొందిన మా హైటెక్స HYTEX ఉపయోగించి చూడండి. వయోభేదమిలేదు. స్త్రీలు, పురుషులు కూడా వుపయోగించవచ్చు. HYTEX is a great name and meant for popular people. 1 Phail (20 T. A. B. S.) Rs. 7.50 advance By M.O. 3 Phails (60 Tabs) Rs. 15/- money order by advance.
M/S. VICTORIA COMMERCIAL CO.,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)
Correspond in English (AMW/8/78)

**దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అనసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా. రండి

**డా॥ దేవర, ఫోన్ 551,**
మార్కాపురం [illegible]

బ్రాంచి: 26, వార్డు [illegible] రోడ్, మద్రాసు-17.

మీరు చదివారా?



**మిలియన్ జోక్సు**

మిమ్మల్ని, మీ కుటుంబంలోని
ప్రతిఒక్కరినీ కవ్వించి నవ్వించే
సచిత్ర విచిత్ర వినోదకధల మాసపత్రిక


**ఐటెక్స్ - మాట్. ఫినిష్ తిలకము**

నాణ్యతను పరిశోధించి
వ్యత్యాసమును చూడండి

ఐటెక్సు మాట్ ఫినిష్ (EYETEX MATT FINISH) తిలకము మీ మృదువైన చర్మమునకు సరిపోయినది. మీ అందమును ప్రజ్వలింపజేయును. అనేకమైన మంచి రంగులలో. చర్మమునకు హాని కలగని మంచి సువాసన ద్రవ్యములతో జేయబడినది.

ఇది ఔషధములు మరియు అలంకార వస్తువుల యాక్ట్ మరియు రూల్సు ప్రకారము - విజ్ఞాన పూర్వకముగా తయారుచేయబడినది.

ఒక్కొక్క ట్యూబులోను 50% ఎక్కువ తిలకము అదే ధరకు దొరుకుటచే చాల పొదుపైనది.




EYETEX

**33 సంవత్సరముల అనుభవము వేరు విధముగా పొందుటకు వీలులేదు.**

ARAVIND LABORATORIES MADRAS-600 033

# ముక్కు కన్నీళ్ళు

నేసుతోసహా కూలిపోయిన ప్రహరీలు. జరాసంధుణ్ణి చీల్చేసినట్లు నిలువునా రెండుగా చీలిపోయిన చెట్లు కొమ్మలూ, ఆకులూ పూర్తిగా పోయి మొండిగా నిలబడి ఉన్న మానులు. ఉప్పుగాలికి నల్లగా మాడిపోయిన లతలూ తీగెలూనూ. అడ్డంగా నిలువుగా చిందరవందరగా పడిపోయి ఉన్న కొబ్బరి చెట్లూ తాటిచెట్లూ, మెలికలు తిరిగిపోయి వంగిపోయిన లైటు స్తంభాలు గాలికి తెగిపోయి నేలమీద చిక్కులు పడుతూ జీరాడుతూన్న ఎలక్ట్రిక్, టెలిగ్రాఫ్ తీగలు. మధ్య మధ్యలో కూలిపోయిన పాకలూ, ఎగిరివచ్చి పడిన తాటాకులూ, విరిగి ముక్కలు ముక్కలుగా చిమ్మబడ్డ సిమెంటు రేకులూ, ఒక్కొక్క చెట్టుకింద, ఒక్కొక్క పాకలో కూలిన తాటిదూలం కింద పడ్డ ప్రాణాలు వదిలిన నిర్భాగ్యులు, సత్తెయ్యగుండె చెదిరిపోతోంది. ఉండుండి వేగంగా కొట్టుకొంటోంది. మళ్ళీ ఒక్కసారిగా ఆగినట్లు అనిపిస్తోంది. "ఈ చచ్చిపోయిన వాళ్ళల్లో తన ముత్తేలూ, సంపేదూ...?"— సత్తెయ్యకి వెర్రి బాధ వచ్చి ఆ కొమ్మల మధ్య చదిగిలబడి బావురు మని ఏడ్చాడు. కాస్సేపటికి సర్దుకుని కళ్ళు తుడుచుకుంటూంటే, పక్కనే మూలుగు వినిపించింది. అటు చూశాడు. బాగా తన కాలంత లావు కొమ్మకింద, [illegible] పడిపోయి ఉన్న ముత్యాలు. "నా ముత్తేలు బతికేఉంది" అనే సంబరంతో గబగబా వెళ్ళి మీదపడి ఉన్న కొమ్మ తప్పించి, నుదుటి మీంచి కారుతూన్న రక్తాన్ని తుడిచి, ఆమె తలని తన తొడమీద పెట్టుకుని చెంపలు నిమరసాగాడు.

కాస్సేపటికి ముత్యాలు నీరసంగా కళ్ళు తెరిచి ఎవ్వరోనని చూసి బావురు మని ఏడ్చింది. కాస్సేపటికి స్థిమితపడి "మన సంటాడు ఏడీ మావా ?" అంది. సత్తెయ్య గాభరాగా "అదేంటే నువ్వొక్కదానివే ఈ కొమ్మ కింద పడున్నప్పటికి వాడు సంటిట్లో లేడా ?" అని అడిగాడు. ముత్యాలు భోరున ఏడుస్తూ "లేదు మావా! నీ ఎనకాల పడిచి వొచ్చావన్నావా ?... [illegible] పోయాడు. పెద్ద గాలొచ్చింది. సంటాడు సంకలోంచి ఎల్లి దూరంగా పడ్డాడు.

## కాక్టూస్

విద్యార్థుల విజ్ఞానాన్ని పరిశీలించడానికి దోహదం కల్పించిన ఎలక్ట్రానిక్ యంత్రం, నేడు విద్యాబోధనకు సైతం విస్తృతంగా వినియోగపడుతూంది. 'కాక్టూస్' అనే రష్యన్ మరమనిషి, విద్యార్థుల వర్తమాన అభివృద్ధిని అజమాయిషీ చేయడానికి అపూర్వమైన ఉపకరణం'.

చాలా కాలంగా సోవియట్ యూనియన్‌లోని విశ్వవిద్యాలయాలు, కాలేజీలు యీ యంత్రాలను పరీక్ష సమయంలో విద్యార్థులను అజమాయిషీకి వినియోగిస్తున్నారు. ఇంతకు ముందు వాటిని ప్రతి పాఠానికీ ఉపయోగించగలిగే వారు కాదు. ఎందుచేతనంటే, ప్రతి కొత్త ప్రశ్నకు వాటిని చాలా సర్దుబాటు చెయవలసి వుండేది. కానీ,'కాక్టూస్'కు ప్రశ్నావళిలో నింపిన కార్డులున్నాయి. వాటిని తయారు చేయడానికి పర్యవేక్షకునికి చాలా తక్కువ వ్యవధి తీసుకుంటుంది.

సోవియట్ ఉన్నత విద్యా సంస్థల్లో సాంకేతిక సదుపాయాల సహాయంతో విద్యార్థుల అజమాయిషీకీ, వారి బోధనకూ విస్తృతావకాశాలున్నాయి నేడు, విశ్వ విద్యాలయాలు, కళాశాలలు విద్యాబోధనకూ, విద్యార్థుల అజమాయిషీకి యంత్రాలు, అధునాతన పరికరాలతో కంప్యూటరతో సహా, తమ స్వంత టి.వి. కేంద్రాలు, భాషా పరిశోధనాగారాలు, సినిమా థియేటర్లు నిర్మించుకుంటున్నాయి.

---

అయ్యో... నాయనోయ్ అంటూ ఆ చీకట్లో అటూ ఇటూ ఆడికోసం వెతుకుతూనే ఉన్నా ...ఇంతలో ఈ కొమ్మ వొచ్చి కణత మీద పడింది...'' సత్తెయ్య గుండె గతుక్కుమంది. "అమ్మ ఎక్కడ సచ్చిపోతుందో అని తను అమ్మ సంగతి చూసుకున్నాడు గాని, అన్నయ్యా బావయ్యల లాగ పెళ్ళాం పిల్లల సంగతే చూసుకుంటే... "సత్తెయ్యా కడుపులో ఎవరో కెలికినట్టయింది... ఛీ ...ఇదేం ఆలోసన ? పాడు ఆలోసన ?... సంటాడు కంటే అమ్మ ఎక్కువ కాదూ తనకి? అవును... కాని... కాని... తనకి ఇదరూ కావాలి... అమ్మా.. సంటాడు... ఇద్దరూ...'' ఇలా దిగాలుపడి చాలాసేపు జీవచ్ఛవంలా కూర్చుండిపోయాడు సత్తెయ్య. తర్వాత ముత్యాలు దుఃఖాన్నీ తన ఆవేదననీ ఎలా తగ్గించుకోవాలో తెలియక ఏదో పిచ్చివాడిలా, అటూ ఇటూ మతి లేకుండా, చంటాడి కోసం వెతికిన చోటే వెతక సాగాడు. ఉన్నట్టుండి ఓ పెద్ద తాటాకు కింద ఏదో కదిలిన చప్పుడైంది. చటుక్కున తాటాకు ఎత్తాడు.

అంతే! "ముత్తేలూ'' అంటూ సంతోషంతో ఒక్క కేకేశాడు. ఏడ్చేడ్చి సొమ్మసిలి నీరసంగా నిద్రపోతూ చంటాడు ఆ తాటాకు కింద కనిపించాడు. "నీసేతిలోంచి పడిపోయిన చంటాడిమీద దేవుడే వొచ్చి ఈ ఆకు కప్పేడే!'' అంటూ సంబరంగా పిల్లాడిని లేవదీసి గుండెలకి హత్తుకుని ముత్యాలికి అందించాడు.

మధ్యాహ్నానికి పెళ్ళాన్నీ పిల్లాడినీ తీసుకుని బడి అరుగు చేరుకున్న సత్తెయ్యకి అక్కడ కోటయ్య కుటుంబంకాని, సింహాద్రి కుటుంబంకాని, ఆఖరికి వచ్చే పోయే ప్రాణంతో గుటగుట లాడుతూ పడివున్న సరమ్మకాని, కనిపించలేదు. అక్కడ తల దాచుకుని ఉన్న వాళ్ళని అడిగి చూశాడు. కనీసం ఎటు వెళ్ళారో కూడా వాళ్ళు చెప్పలేక పోయారు

ఆ తర్వాత నాలుగైదు రోజులదాకా నిరాశ్రయులైన వేలాది ప్రజలతో కలిసి, దాతలు పెట్టిన అన్నం తింటూ, ప్రభుత్వం వాళ్ళు ఇచ్చిన బియ్యం వండుకుంటూ సత్తెయ్య తన భార్యా పిల్లాడితో కాలం గడిపాడు. వారం గడిచాక తెలిసింది "ఎసు ముత్యాల్ని వెతుక్కుంటూ బయలుదేరిన మరో గంటకి అమ్మ చచ్చిపోయిందనీ గాలివానలో చచ్చిపోయినవాళ్ళ కుటుంబానికి గవర్నమెంటు వాళ్ళు వెయ్యేసిరూపాయలు ఇస్తారని తెలిసి, ఆవెయ్యిలో తనెక్కడ వాటాకి వస్తాడో అని భయపడి అన్నయ్యా బావయ్యా అమ్మశవాన్ని తీసుకుని వెళ్ళిపోయారనీ, తర్వాత తహసీల్దారు దగ్గర ఆ డబ్బు తీసుకుని ఇద్దరూ పంచుకొన్నారనీ, ఆ తర్వాత అమ్మని అథమం దహనం అయినా చెయ్యకుండా స్మశానంలో పూడ్చి పెట్టారనీ''ను

సత్తెయ్య బావురుమంటూ స్మశానానికి వెళ్ళాడు. సరమ్మని పూడ్చిపెట్టిన చోటు దగ్గర 'అమ్మా' అంటూ కుప్పగా కూలి పోయాడు "ఏడవకు మావా. నువ్వు అత్తని అలా రచ్చించావు అందుకే మన సంటాడిని దేవుడు ఇలా బతికించాడు అనుకో. అత్తకోసం ఏడవమాకు'' అంటూ సత్తెయ్య కన్నీళ్ళ నయిలే ముత్యాలు తుడిచింది. కాని, ఇన్నాళ్ళా సరమ్మ అన్నం తిన్నాక కంచం, అన్నం గిన్నె, కడిగేసిపోసిన మెతుకులు తింటూ, ఆమె పాక దగ్గరే పడుకుని ఉండే కుక్క, ఈ తుఫానులో ఎలాగో బతికి, అక్కడికి చేరుకుని సత్తెయ్య పక్కనే కూర్చుని అతనితోపాటు కన్నీళ్ళు కారుస్తూంది. మరి దాని కన్నీళ్ళు ఎవరు తుడుస్తారు ?

---

### ఋణం

కొన్నే క్షణాలైనా
నువ్వు కోపంతో
మౌనం వహిస్తే......
నా గుండె ఎందుకింతగా నలిగిపోతుందో ?
ఎవ్వరూలేనిఏకాకినవిపిస్తుంది...
తక్షణమె అనంతరవాయువుల్లో
కలిసిపోవాలనిపిస్తుంది–
ఎందుకు ?... ఎందుకు ? ?...
గత జన్మలో
తీర్చలేనంతగా ఋణమిచ్చి ఉంటావు–
అందుకే... అందుకే......
కసిగా నా అంతులేని అనురాగాన్ని
వడ్డీతో సహా వసూలు చేసుకుంటున్నావు !

— శారద సదానంద్.